www.aksharadarbar.com
సోమవారం 19, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :166 | పేజీలు : 04 | వెల : 05

ఆత్మీయ బంధం

అన్నాచెల్లెల.. అక్కా తమ్ముళ్ల బంధానికి ప్రతీకైన రక్షాబంధన్ పండుగను సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తమ సోదరులకు సోదరీమణులు రక్షాబంధన్ కట్టి ఆశీర్వచనాలు తీసుకున్నారు. రాఖీపండుగను పురస్కరించుకొని పట్టణాలు, పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. దుకాణా సముదయాలు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

04

సీఎంకు రాఖీ కట్టిన మంత్రి సురేఖ

రాఖీ పండుగను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. సీఎంతో పాటు మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డికి ఆమె రాఖీ కట్టారు. ఈ సందర్భంగా మంత్రి వెంట ఉన్న వారి మనవరాలు కొండా శ్రేష్ఠ పటేల్, మనవడు శ్రీయాన్ష్ మురళీకృష్ణ పటేల్ సీఎం ఆశీస్సులు తీసుకున్నారు.

–అక్షర దర్బార్, హనుమకొండ

రాణా అడ్డాగా సెటిల్ మెంట్లు!

సివిల్, భూ తగాదాల్లో తలదూర్చుతున్న పోలీస్ అధికారి

- అవగాహన కుదుర్చుకొని భూ వివాదాలు, ఫైనాన్స్ పంచాయతీల పరిష్కారం
- టార్గెట్ రీచ్ కావడానికి బెదిరింపులు, నిర్బంధం
- అవసరమైతే మహిళలనూ రోజుల తరబడి స్టేషన్ లోనే...
- తన రూటే సెప'రేట్' అనే రీతిలో వ్యవహరిస్తున్న ఓ పోలీస్ అధికారి
- ట్రై సిటీలో క్రైమ్ రేట్ ఎక్కువగా ఉండే ఠాణా పరిధిలో చర్చనీయమైన ఆయన తీరు
- బాధితుల ఫిర్యాదులతో గుర్రుగా ఉన్నతాధికారులు?

ఓపెన్ గా గంజాయి అమ్మకాలు. చాక్లెట్స్, సిగరెట్ల రూపంలో పెరిగిపోతున్న మత్తు పదార్థాల విక్రయాలు. గంజాయి సేవించి మహిళలను వెంబడిస్తున్న యువత. ఆకతాయిల వేధింపులు. రహదారులపై జనం మధ్యే ఘర్షణలు. వేర్లునుకున్న రౌడీయిజం. భూ కబ్జాలు, బెదిరింపులు, దాడులు, సెటిల్ మెంట్లు. విచ్చలవిడిగా పేకాట శిబిరాలు. పీడీఎస్ రైస్ వంటి మాఫియాలు. పెట్రేగిపోతున్న దొంగలు. వీటన్నింటిని అడ్డుకుని ప్రజలకు మేమున్నాం అనే ధైర్యం నింపాల్సిన స్థానిక పోలీస్ అధికారే అసాంఘిక శక్తులను ప్రోత్సహించేలా వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. స్వయంగా ఆయనే సెటిల్ మెంట్లు నిర్వహిస్తున్నారు. అంతేకాదు భూ, సివిల్ తగాదాలతో పాటు ఆదాయం సమకూరే ప్రతి అంశంలో తల దురుస్తున్నారు. అవగాహనతో పోలీస్ స్టేషన్ అడ్డాగా తన కార్యకలాపాలు సాగిస్తున్నారు. తన రూటే సెప'రేట్' అనే రీతిలో నడుచుకుంటున్నారు. వరంగల్ మహానగరంలో క్రైమ్ రేటు అధికంగా ఉండే ఒక పెద్ద ఠాణాలో విధులు నిర్వహిస్తున్న ఈయన తీరు ప్రస్తుతం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. బాధితులు తమను సంప్రదిస్తుండటంతో ఈ అధికారి శైలిపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. - అక్షర దర్బార్, నిఘా విభాగం

02

మంత్రి జన్మదిన వేడుకల్లో అపశృతి

బాణసంచా పేలుళ్లలో ఓ యువతికి గాయాలు

03

కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్‌పై నజర్

- త్వరలో ట్రయల్ రన్ కు చర్యలు
- పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

ప్రభుత్వం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొనాయిమాకుల వద్ద ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ పై నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపై దృష్టి సారించింది. ఆదివారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పరకాల శాసనసభ నియోజకవర్గం పరిధిలోని అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పెండింగ్ లో ఉన్న కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇరిగేషన్ అధికారులతో కలిసి కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు . - అక్షర దర్బార్, గీసుకొండ

02

రాణా అడ్డాగా సెటిల్ మెంట్లు!

- సివిల్, భూ తగాదాల్లో తల దూర్చుతున్న పోలీస్ అధికారి
- అవగాహన కుదుర్చుకొని భూ వివాదాలు, ఫైనాన్స్ పంచాయతీల పరిష్కారం
- టార్గెట్ రీచ్ కావడానికి బెదిరింపులు, నిర్బంధం
- అవసరమైతే మహిళలనూ రోజుల తరబడి స్టేషన్ లోనే...
- తన రూటే సెప'రేట్' అనే రీతిలో వ్యవహరిస్తున్న ఓ పోలీస్ అధికారి
- టై9 సిటీలో క్రైమ్ రేట్ ఎక్కువగా ఉండే ఠాణా పరిధిలో చర్చనీయమైన ఆయన తీరు
- బాధితుల ఫిర్యాదులతో గుర్రుగా ఉన్నతాధికారులు?

అక్షర దర్బార్, నిఘా విభాగం: ఓపెన్ గా గంజాయి అమ్మ కాలు. చాక్లెట్స్, సిగరెట్ల రూపంలో పెరిగిపోతున్న మత్తు పదార్థాల విక్రయాలు. గంజాయి సేవించి మహిళలను వెంబడిస్తున్న యువత. ఆకతాయిల వేధింపులు. రహదారులపై జనం మధ్యే ఘర్షణలు. వేర్లునుకున్న రౌడీయిజం. భూ కబ్జాలు, బెదిరింపులు, దాడులు, సెటిల్ మెంట్లు. విచ్చలవిడిగా పేకాట శిబిరాలు. పీడీఎస్ రైస్ వంటి మాఫియాలు. పెట్రేగిపోతున్న దొంగలు. వీటన్నింటిని అడ్డుకుని ప్రజలకు మేమున్నాం అనే ధైర్యం నింపాల్సిన స్థానిక పోలీస్ అధికారే అసాంఘిక శక్తులను ప్రోత్సహించేలా వ్యవహరిస్తుండటం విమర్శలకు తావిస్తుంది. స్వయంగా ఆయనే సెటిల్ మెంట్లు నిర్వహిస్తున్నారు. అంతేకాదు భూ, సివిల్ తగాదాలతో పాటు ఆదాయం సమకూరే ప్రతి అంశంలో తల దురుస్తున్నారు. అవగాహనతో పోలీస్ స్టేషన్ అడ్డాగా తన కార్యకలాపాలు సాగిస్తున్నారు. తన రూటే సెప'రేట్' అనే రీతిలో నడుచుకుంటున్నారు. వరంగల్ మహానగరంలో క్రైమ్ రేటు అధికంగా ఉండే ఒక పెద్ద ఠాణాలో విధులు నిర్వహిస్తున్న ఈయన తీరు ప్రస్తుతం పోలీసు శాఖలో చర్చనీయాంశమైంది. బాధితులు తమను సంప్రదిస్తుండటంతో ఈ అధికారి శైలిపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గుర్రుగా ఉన్నట్లు తెలిసింది.

ఓ చిట్ ఫండ్ పై వివాదం

మాస్ ఏరియాతో కూడినదిగా చెప్పుకునే నగరంలోని ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయనేది ప్రచారంలో ఉంది. పరిధి కూడా ఎక్కువగా ఉండటం వల్ల ఈ స్టేషన్ లో పనిచేసే అధికారులకు ఎవరికైనా విధి నిర్వహణ ఒక సవాల్ వంటిది. ఇలాంటి పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న ఓ అధికారి శాంతి భద్రతల పరిరక్షణ పక్కకు పెట్టి అక్రమంగా కాసులు కూడబెట్టుకోవడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సివిల్, భూతగాదాలు, ఫైనాన్స్ వివాదాల్లో తలదురుస్తూ అవగాహన కుదుర్చుకుని సెటిల్ మెంట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఈ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ ఘటన ఆయన పని తీరుకు ఓ మచ్చుతునక. వివరాల్లోకి వెళితే... విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఒక చిట్స్ వ్యాపారి ఈ స్టేషన్ పరిధిలో గల ఓ ప్రాంతంలో చిటూ ఫండ్ నిర్వహించాడు. సుమారు 300 మందికి పైగా సభ్యులు ఈ చిట్ ఫండ్ లో ఉన్నట్లు తెలిసింది. ఈ చిట్ ఫండ్ లో ఇటీవల నష్టాల అంశం తెరపైకి వచ్చింది. ఈ చిట్ ఫండ్ లో చీటీలు వేసిన వారికి కాలపరిమితి ముగిసిన తర్వాత కూడా సమయానికి డబ్బు ఇవ్వకపోవడం వల్ల వివాదానికి దారి తీసింది. డబ్బు రావలసిన వారు యజమానిని కలిసి నిలదీశారు. పలుమార్లు గొడవపడ్డారు. తమకు రావాల్సిన డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో యజమాని ఈ స్టేషన్ పరిధిలో ఉన్న తమ ఇంటికి తాళం వేసి కుటుంబంతో సహా ఇక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఓ అధికారిని సంప్రదించారు.

– మహిళలనూ రోజుల తరబడి...

చిట్ ఫండ్ ఓనర్ వల్ల నష్టపోయిన బాధితులకు న్యాయం జరగాల్సిందే. దీన్నెవరు కూడా కాదనరు. కానీ, ఇక్కడ ఏం జరిగిందంటే.. బాధితులు తనకు ఫిర్యాదు చేయడంతో ఈ స్టేషన్ లోని పోలీస్ అధికారి 'తన దారి రహదారి' అనే రీతిలో వ్యవహరించడం విమర్శలకు దారి తీసినట్లు సమాచారం. సదరు పోలీస్ అధికారి అందుబాటులో ఉన్న టెక్నాలజీని వాడుకుని కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఉన్న చిట్ ఫండ్ యజమాని, అతని భార్య, కొడుకు, కూతురిని కూడా ఇటీవల అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. చిట్ ఫండ్ ఓనర్ సహా ఆయన కుటుంబ సభ్యులను నలుగురిని నేరుగా ఇక్కడి స్టేషన్ కు తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ నలుగురిని నాలుగు రోజుల పాటు పగలు, రాత్రి స్టేషన్ లోనే పెట్టి బాధితులను పిలిచి సెటిల్ మెంట్లకు దిగినట్లు తెలిసింది. ఈ క్రమంలో చిట్ ఫండ్ ఓనర్ కు, బాధితులకు మధ్య స్టేషన్ లోనే చిట్స్ అమౌంట్ చెల్లింపు విషయమై ఒప్పందాలు జరిగినట్లు సమాచారం. అంతేకాదు చిట్ ఫండ్ ఓనర్ ఒంటిపై, ఆయన భార్య ఒంటిపై ఉన్న బంగారం గొలుసు, ఉంగరం వంటివీ స్టేషన్ నుంచే కొందరు బాధితులకు చేరినట్లు తెలిసింది. అయితే ఈ నాలుగు రోజులు చిట్ ఫండ్ ఓనరుతోపాటు ఆయన భార్య, కొడుకు, కూతురూ స్టేషన్ లోనే ఉండటం, వీరిలో ఇద్దరు మహిళలను రాత్రి వేళ కూడా వదిలిపెట్టకుండా స్టేషన్ లోనే పెట్టినట్లు తెలిసింది. ఈ మహిళల్లో చిట్ ఫండ్ ఓనర్ కూతురు సాఫ్ట్ వేర్ అని సమాచారం. నలుగురిని రోజుల తరబడి స్టేషన్ లో తమ అదుపులో పెట్టుకున్న పోలీసు అధికారి ఆ తర్వాత కేసు నమోదు చేసి ఈ నలుగురినీ ఇక్కడ ఉన్న వారి ఇంటి వద్ద అరెస్టు చేసినట్లు పేర్కొంటూ కోర్టులో హాజరు పరిచారని సమాచారం. అనంతరం కూడా చిట్ ఫండ్ ఓనర్, ఆయన కుటుంబ సభ్యులతో అమౌంట్ విషయమై మాట్లాడేందుకు ఈ పోలీస్ అధికారి ఇప్పటికీ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటివి ఈ స్టేషన్ పరిధిలో మరికొన్నీ జరిగినట్లు సమాచారం.

కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ పై నజర్

- త్వరలో ట్రయల్ రన్ కు చర్యలు
- పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య శారద

అక్షర దర్బార్, గీసుకొండ: ప్రభుత్వం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొనాయిమాకుల వద్ద ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ పై నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంపై దృష్టి సారించింది. ఆదివారం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పరకాల శాసనసభ నియోజకవర్గం పరిధిలోని అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా పెండింగ్ లో ఉన్న కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇరిగేషన్ అధికారులతో కలిసి కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ను సందర్శించి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. కొనాయిమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ ట్రయల్ రన్ కు వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె అధికారులను ఆదేశించారు. 14 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం ఉ స్కీం నిర్మాణం చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ లో పంపులు, మోటార్లు బిగించినందున ఇంకా మిగిలి ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్స్ తదితర ఏర్పాట్లను పూర్తి చేసుకొని త్వరితగతిన ట్రయల్ రన్ చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిగిలి ఉన్న భూసేకరణను త్వరగా చేయాలని కలెక్టర్ అధికారులను కోరారు. ఆమె వెంట ఎస్సారెస్పీ డీఈ రామకృష్ణ, ఏఈ కిరణ్మయి తదితరులు ఉన్నారు.

అన్ని దానాల్లో రక్తదానం మిన్న

- నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి
- ఎమ్మెల్యే పుట్టినరోజు పురస్కరించుకొని రక్తదాన శిబిరం

దుగ్గొండి, అక్షర దర్బార్ : ప్రాణాపాయస్థితిలో ఉన్న మరొకరి ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం ఎంతగానో దోదపడుతుందని, అన్ని దానాల కెల్ల రక్తదానం ఎంతో గొప్పదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోపుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని ఎన్ని బాయి పార్టీ కార్యాలయంలో దుగ్గొండి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథి హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రల బాబు వర్కింగ్ ప్రెసిడెంట్లు కిరణ్ రెడ్డి నర్సింగరావు యువజన నాయకులు త్యాగం శివాజీ రవివర్మ బండారి ప్రకాష్ బొమ్మి నేని భరత్ నరేష్, అసాల అశోక్ లతో పాటు పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు

అక్షర దర్బార్, భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొండ యువసేన జయశంకర్ జిల్ల అధ్యక్షులు గజవెల్లి అర్జున్ ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగోతి తిరుపతి, కుమార్ యాదవ్, భిక్షపతి, కొండా అభిమానులు పాల్గొన్నారు.

మంత్రి జన్మదిన వేడుకల్లో అపశృతి

బాణసంచా పేళుళ్లలో ఓ యువతికి గాయాలు

అక్షర దర్బార్, కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ సిద్దయ్య హోటల్ వద్ద మెయిన్ రోడ్‌పై సోమవారం రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుల నేతృత్వంలో కేక్ కట్ చేసి తూర్పులోని పారిశుద్ధ్య కార్మికులకు చీరెలను, బిర్యానీ పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పేల్చిన బాణసంచాతో సోదరునికి రాఖీలు కట్టేందుకు రోడ్డుపై వెళుతున్న యువతి ఇంజపురి హరిణీకి గాయాలయ్యాయి. ఈవిషయం తెలిసిన వెంటనే అమె కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న అసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతున్న హరిణీని కాంగ్రెస్ నాయకులు పరమార్శించి రూ.5వేలు అర్ధిక సహాయం అందించారు. మేన్‌రోడ్డుపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్ల బాణసంచా పేల్చడం వల్ల పలువురు ఇబ్బందుల పాలు కావడమే కాకుండా యువతి హరిణీతో పాటు మరో ఇద్దరు గాయాల పాలు కావడాన్ని స్థానికులు విమర్శిస్తున్నారు.

రేపటి మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

రేపు జిల్లాకు మంత్రులు జూపల్లి, కొండ, సీతక్క రాక

అక్షర దర్బార్, భూపాలపల్లి: రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండ సురేఖ, దానసరి సీతక్క ఇతర ముఖ్య నేతలు భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ,గణపురం మండల కేంద్రాలలో మంగళవారం పర్యటించనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కోటంచ,తిరుమలగిరి శివారు ప్రాంతంలో గల పాండవుల గుట్టలు, బుగులోని జాతర, గణపురం మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువు కట్ట, గణపేశ్వరాలయం కోటగుళ్లు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేపు 20వ తేదీన రాష్ట్ర

మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు ముఖ్యంగా పాండవుల గుట్ట పైనుంచి బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టకు నేరుగా వెళ్లేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా గణపసముద్రం చెరువు కట్ట, కోట గుళ్ళు ఇతర అభివృద్ధి పనులు చేసేలా ప్రతిపాదనలు పంపనున్నట్లు ఎమ్మె ల్యే సత్యనారాయణ రావు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు టిపిసిసి సభ్యులు మండల నాయకులు యూత్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మన్న నీకు సలాం అన్న...

- ఆత్మీయతను పంచిన ఆడపడుచులు...
- సమ్మి గౌడ్‌కు వెల్లువలా రాఖీలు...
- చేసిన సాయాన్ని గుర్తు చేసుకున్న వైనం..

అక్షర దర్బార్/కేసముద్రం : ఆపద వచ్చిందంటే ఆపన్నహస్తం ఇచ్చే మా అన్న సమ్మ న్నకు ఎలాగైనా వెళ్లి రాఖీ కట్టాలని అనుకున్నారు ఆ ఆడపడుచులు.. తమకు చేసిన సాయాన్ని గుర్తు చేసుకున్నారు.. పల్లెలు దాటి.. గల్లీలు దాటి రాఖీ కట్టేందుకు బయలుదేరారు. తోబుట్టువుగా తోడు నిలిచిన సమ్మ న్నను చూసి

సంతోషపడ్డారు.రాఖీ అంటే రక్షాబంధన్ అని.. ఎందరో ఆడపడుచులకు అండగా ఉంటూ చేయూతనందిస్తున్న సమ్మి గౌడ్‌కు రక్షాబంధన్ సందర్భంగా ఎందరో ఆత్మీయులు,ఆత్మబంధువులు ఆయన ఇంటికి తరలివచ్చారు.. తమ అన్నలా భావించి రాఖీలు కట్టారు.తమ ఆత్మీయతను చాటారు.రాఖీ అంటే రక్త సంబంధీకులే కాదు.. ఆత్మబంధువులను కూడా కలిపేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత సమ్మి గౌడ్ తనకు తోబుట్టువులు లేకున్నా ఆ లోటు కనపడకుండా ఇంతమంది ఆక్కాచెల్లెళ్లు ఉన్నారని ఆయన ఆనందభాష్పాలు కార్చారు.అనంతరం కేసముద్రం మండలంలోని అందరు అక్కా చెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రక్షాబంధన్ సాక్షిగా మండలంలోని మహిళలకు ఎలాంటి సమస్య ఉన్నా తాను ఓ తోబుట్టువుగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మహిళలకు హామీ ఇచ్చారు...

దోషులను కఠినంగా శిక్షించాలి

అక్షర దర్బార్, తొర్రూరు: వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మె ర విశ్వేశ్వర రావు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్ లు కేంద్ర ప్రభుత్వాన్ని, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో కలకత్తాలోని ఆర్జీకార్ హాస్పిటల్ లో ట్రైనీ వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ గాంధీ సెంటర్లో నిరసన తెలిపారు. అనంతరం వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ...78 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశంలో ప్రభుత్వాలు నేటికీ విద్యార్థినిలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు, బూతు సాహిత్యలను పూర్తిస్థాయిలో అరికట్టకుండా దిశా, నిర్భయ లాంటి చట్టాలెన్ని తెచ్చిన ఉపయోగం లేదని పాలకులను ప్రశ్నించారు. తక్షణమే పాలకులు స్పందించి అర్జీకర్ ఘటనకు కారకులైన దుండగులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారించి కఠినంగా శిక్షించి వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి యాకూబ్, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి కిరణ్ కుమార్, సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీను, నాయకులు లక్ష్మణ్, పరుశురాం, వెంకన్న, కుమార్, వెంకన్న, శ్రీశైలం, యాకయ్య, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

ఆత్మీయ బంధన్

అన్నా చెల్లెల.. అక్కా తమ్ము ళ్ల బంధానికి ప్రతీకైన రక్షాబంధన్ పండుగను సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. తమ సోదరులకు సోదరీమణులు రక్షాబంధన్ కట్టి ఆశీర్వచనాలు తీసుకున్నారు. రాఖీపండుగను పురస్కరించుకొని పట్టణాలు, పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. దుకాణా సముదయాలు కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

సీఎంకు రాఖీ కట్టిన మంత్రి, మేయర్

అక్షర దర్బార్, వరంగల్: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి సోమవారం హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డిని కలసి ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మహిళ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన మహిళా కాంగ్రెస్

ధన్యవాదాలు తెలిపిన ఎమ్మె ల్యే గండ్ర..

అక్షర దర్బార్, భూపాలపల్లి: రాఖి పండుగ సందర్భంగా ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మరియు చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి గారి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మె ల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ..రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ఆడబిడ్డలకు ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఎమ్మె ల్యే స్పష్టం చేశారు. అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కాచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆడపడుచుల పక్షపాతి అని చెప్పుకొచ్చారు. రక్షాబంధన్ సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

నర్సంపేటలో

అక్షర దర్బార్, నర్సంపేట : రక్షాబంధన్ వేడుకలు సోమవారం నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఊరూర వాడ వాడల ఘనంగా జరిగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా దూర ప్రాంతాల్లో ఉన్న అక్కా చెల్లెలు సైతం తమ సోదరుల వద్దకు వచ్చి రాఖీలు కట్టి ఆత్మీయతను చాటారు. రాఖీ పండుగ సందర్భంగా రాఖీ దుకాణాలు గిరాకితో పెరిగాయి. రాఖీ కట్టిన సందర్భంలో సోదరులు సోదరులకు బహుమతులు అందజేసి ఆప్యాయతను పంచుకున్నారు.

దొంతి మాధవ రెడ్డికి తిలకం పెట్టి రాఖీ కడుతున్న కుమార్తె అనన్య రెడ్డి

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

అక్షర దర్బార్,తొర్రూరు: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం రక్షాబంధన్ పర్వదిన వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ము ళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకైన రాఖీ పండుగను పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రతి ఇంట్లో ఆనందోత్సాహాలు, ప్రేమానురాగాలు వెల్లివిరిశాయి. రాఖీ పండుగ సందర్భంగా తెల్లవారుజాము నుండి అక్క చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా తమ సోదరులకు రాఖీలు కట్టి కలకాలం తమకు రక్షగా ఉండాలని వారు కోరుకున్నారు. తమకు రాఖీలు కట్టిన సోదరీమణులకు సోదరులు తమ శక్తి మేరకు కానుకలు అందజేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కలకాలం వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఆర్టీసీ డ్యూటీలో ఉన్న సోదరుడికి బస్సులోనే రాఖీ కట్టిన చెల్లెలు

అక్షర దర్బార్, పరకాల : రాఖీ పౌర్ణమి సందర్భంగా పెద్దకోడపాక గ్రామ అడబిడ్డ ముక్క సరస్వతి తన సోదరుడు పోకల కృష్ణమూర్తి ఆర్టీసీ కండక్టర్ కావడంతో డ్యూటీలో ఉన్న సోదరుడు హనుమకొండ నుండి వస్తున్న క్రమంలో పెద్దకోడెపాక క్రాస్ వద్ద బస్సు ఆపి తన సోదరుడికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తన సోదరుడి మీద ఉన్న ప్రేమను ఆడబిడ్డ ఈ విధంగా వ్యక్త పరచడంతో ప్రయాణికులందరూ కండక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే దొంతి జన్మదిన వేడుకలు

నర్సంపేట, అక్షర దర్బార్ నర్సంపేట: ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట డివిజన్లోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు. అభిమానులు కేకులు కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో అన్నదానం రక్తదానం నిర్వహించారు.